పలు కుటుంబాలకు హరీశ్‌రావు పరామర్శ

మెరుగు మల్లేశం కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట, జనవరి 19: సిద్దిపేట నియోజకవర్గంలోని పలు కుటుంబాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శించారు. సిద్దిపేట పట్టణంలోని లింగారెడ్డిపల్లికి చెందిన బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు మెరుగు మహేశ్ తండ్రి మెరుగు మల్లేశం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శించారు. పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ బుస్స శ్రీనివాస్ తల్లి మరణించగా ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హరీశ్‌రావు వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు విజయేందర్‌రెడ్డి, శోభారఘురామ్, నాయకులు రామస్వామి, రంగయ్య ఉన్నారు.

మల్లన్న దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట, జనవరి 19: మల్లన్న దేవుడి దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు కోరారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్‌లో జరుగుతున్న మల్లన్న దేవుడి ఉత్సవాల్లో ఆయన పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అటు కొమురవెల్లి ఇటు ఇర్కోడ్‌లో మల్లన్న ఉత్సవాలు ఒకేసారి జరగడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మాజీ సీఎం కేసీఆర్ కృషితోనే ఈ ప్రాంతం కాళేశ్వరం జలాలు, రంగనాయకసాగర్ నీటితో పాడిపంటలతో విరాజిల్లుతున్నదన్నారు అనంతరం అక్కడే నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణదేవాలయం, జోడు హనుమాన్ దేవాలయాలను దర్శించుకుని పూజలు చేశారు. ఎమ్మెల్యే హరీశ్‌రావు వెంట సుడా మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు వడ్లకొండ సాయికుమార్, శ్రీకాంత్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ శ్రీహరిగౌడ్, మాజీ సర్పంచ్ సత్యనారాయణగౌడ్, మారెడ్డి మల్లికార్జున్ రెడ్డి, నాయకులు అల్లం కిషన్, అరవింద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇర్కోడ్ మల్లన్న దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

నేడు ప్రజావాణి రద్దు

సిద్దిపేట కలెక్టరేట్, జనవరి 19; రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహణలో అధికారులు ఉన్నందున సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ మనుచౌదరి ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కోసం కలెక్టరేట్‌కు ప్రజలు ఎవరూ రావద్దని ఆయన సూచించారు.

ధర్మ పరిరక్షణకు ప్రభుత్వాలు సహకరించాలి

గజ్వేల్, జనవరి 19: సనాతన ధర్మ పరిరక్షణకు ప్రభుత్వాలు సహకరించాలని సద్గురు మహదేవ్‌స్వామి అన్నారు. గజ్వేల్ పట్టణంలోని ఎస్ కన్వేన్షన్‌లో ఆదివారం జరిగిన సనాతన హిందూ ధర్మజాగృతి మహాసభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు మహోన్నతమైన హిందూ మతాన్ని, సనాతన ధర్మాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో విశ్వబిలయ స్వామి, వీరధర్మేంద్ర పీఠాధిపతి, హరిదాసు స్వామి, నిర్వాహకులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉంటా



రాయపోల్‌లో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్

- మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్

రాయపోల్, జనవరి 19: పదవి ఉన్నా లేకున్నా పేదలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్ అన్నారు. దాతలు శాంతిలాల్ జైన్, ఉత్తమ జైన్, చంపాలాల్ జైన్, రాజ్‌కుమార్ జైన్, సికిందర్ సహకారంతో అదివారం రాయపోల్, దౌల్తాబాద్ మండల కేంద్రాల్లో ఆయా గ్రామాల నిరుపేదలకు సుమారు 800 దుప్పట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుబ్బాక నియోజక వర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నట్లు గుర్తుచేశారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించడంతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా గుర్తింపు వచ్చిందన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలోని గ్రామాలను అభివృద్ధి చేసుకుంటూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీజెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాయపోల్ మాజీ జడ్పీటీసీ యాదగిరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరశర్మ, మాజీ కో ఆప్షన్ సభ్యుడు పర్వేజ్, బీఆర్ఎస్ దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు రహీమొద్దీన్, మాజీ వైస్ ఎంపీపీ శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దేవేందర్, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు హన్మాండ్ల రాజిరెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

గుణాలే దైవానికి మనిషిని చేరువ చేస్తాయి



శిబిరంలో కంటి అద్దాలు అందజేస్తున్న నిర్వాహకులు

కొండపాక(కుకునూరుపల్లి), జనవరి 19: సేవ, త్యాగం, ప్రేమ అనే గుణాలే దైవానికి మనిషిని చేరువ చేస్తాయని విజయదుర్గామాత చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు చెప్పెల హరినాథశర్మ అన్నారు. అదివారం మర్పడగ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున క్షేత్రంలో తూర్పుగోదావరి జిల్లా పీఠాధిపతులు వెదురుపాకగాడ్ 89వ పుట్టినరోజు వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధార్మిక భావవికాసానికి వెదురుపాక గాడ్ బోధనలు దారి చూపిస్తాయన్నారు. అవధాన రంగం, పద్య, కవిత మాధ్యమం ద్వారా సనాతన ధర్మ పరిరక్షణ కోసం కృషిచేస్తున్న అవుసుల భానుప్రకాశ్‌కు విజయదుర్గా ధార్మిక పురస్కారం ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన శిశు వైద్యశిబిరంలో 200 మంది పిల్లలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. వైద్య శిబిరంలో ఎంపిక చేసిన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ప్రముఖ కవి మంచినీళ్ల సరస్వతీ రామశర్మ, అయిత రాజేశం, గట్టు విఠల్, మర్యాల రవీందర్, నర్సింహారెడ్డి, జిల్లా సతీశ్‌కుమార్, కొత్త కృష్ణ, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలు అమలు చేయాలి

నంగునూరు, జనవరి 19 : అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని మాజీ ఎంపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య డిమాండ్ చేశారు. ఆదివారం నంగునూరులో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనగోని లింగంగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాళేశ్వరం కుంగిపోయింది.. కూలిపోయిందని కాంగ్రెస్ పెద్దలు, మంత్రులు అసత్య ప్రచారాలు చేసి అదే కాళేశ్వరం ద్వారా నీటిని రంగనాయకసాగర్ ఎడమ కాల్వలోకి ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి, మంత్రి కొండా సురేఖ ఎలా విడుదల చేశారో చెప్పాలని ప్రశ్నించారు.కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. రైతు భరోసా కింద సంవత్సరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పి నేడు రూ. 12 వేలు మాత్రమే ఇస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్, కేసీఆర్, హరీశ్‌రావుపైన ఆరోపణలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. సమావేశంలో సీనియర్ నాయకులు వేముల వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వేణు, యాదగిరి, రాంరెడ్డి, అజీజ్, రాము, రచ్చ సిద్ధు పాల్గొన్నారు.

నంగునూరులో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల నాయకులు

కొత్తదొమ్మాట వాసికి డాక్టరేట్

రామకృష్ణారెడ్డి

చేర్యాల, జనవరి 19: మండలంలోని కొత్తదొమ్మాటకు చెందిన కర్క రామకృష్ణారెడ్డి డాక్టరేట్ సాధించారు. గుంటూరు జిల్లా కేఎల్ విశ్వవిద్యాలయంలో ఆయన 'రిఫైనింగ్ ప్రొఫెషనల్ రైటింగ్ స్కిల్స్ ఇన్ ఇంగ్లిష్ త్రూ టాస్క్ బేస్ట్ అప్రోచ్' అనే అంశం పై ఇంగ్లిష్‌లో పరిశోధన గ్రంథాన్ని సమర్పించడంతో ఆయనకు డాక్టరేట్ లభించింది. ఇటీవల ఆయనకు యూనవర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. రామకృష్ణారెడ్డి ప్రస్తుతం నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టరేట్ అందుకున్న రామకృష్ణారెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

ఎమ్మెల్యే పల్లా సహకారంతో పేదలకు ఎల్‌వోసీలు

బాధితునికి ఎల్‌వోసీ అందజేస్తున్న గదరాజు యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, జనవరి 19: జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని పేదల వైద్యం కోసం ఎల్‌వోసీలు అందజేస్తున్నామని ఎంపీటీసీల ఫోరం మాజీ రాష్ట్ర కార్యదర్శి గదరాజు యాదగిరి తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంజూరు చేయించిన రూ.75వేల ఎల్‌వోసీని మండలంలోని కడవేర్గులో పిట్టల కరుణాకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరుణాకర్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన ఆయన ఎల్‌వోసీ మంజూరు చేయించాడని గుర్తుచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సిద్దులు, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.గదరాజు చందు, నాయకుల సత్యనారాయణ, కనకయ్య, ఆనందం, నర్సింహులు, బాలనర్సయ్య, అంజయ్య, కనకయ్య, కుమార్, భిక్షపతి, బాలరాజు, కిష్టయ్య పాల్గొన్నారు.

కూలిందన్నారు.. నీళ్లు ఎలా వదిలారు

- కేసీఆర్, హరీశ్‌రావు కృషి ఫలితంగానే కాళేశ్వరం జలాలు
- సుడా మాజీ చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట, జనవరి 19: కూలిపోయిందన్న ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎలా వదిలారని సుడా మాజీ చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. ఆదివారం సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంగ నాగిరెడ్డి, అల్లం ఎల్లం, పార్టీ మండల అధ్యక్షులు ఎర్ర యాదయ్య, ఎద్దు యాదగిరి, మోహన్‌రెడ్డి, హంస కేతన్, అల్లం కిషన్, అరవిందరెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి హోదాలో కొండా సురేఖ నీరు వదలడం సంతోషకరమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్ష ఎకరాలకు నీరు అందిస్తామని ఒప్పుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాక ముందు ప్రాజెక్టుల మీద అనేక విమర్శలు చేసి, తప్పుడు ప్రచారాలు చేశారన్నారు. కాళేశ్వరం మీద చాలా అబద్ధాలు చెప్పారని, ఒక్క ఎకరాకు నీరు రాదని, కుంగిపోయిందని, కాళేశ్వరం దండుగ అని, కమిషన్ల కోసమే అని ఇష్టంవచ్చినట్లు మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు నీరు వదలడానికి పోటీపడి ఫొటోలు దిగుతున్నారని గుర్తుచేశారు. గులాబీ అధినేత కేసీఆర్, హరీశ్‌రావు కృషి వల్ల ప్రాజెక్టులు పూర్తయ్యాయని, రైతులను ఒప్పించి భూ సేకరణ చేశారన్నారు. రైతులకు గోదావరి జలాలు ఇవ్వడానికి నిత్యం కృషి చేసింది కేసీఆర్, హరీశ్‌రావులేనని ప్రజలకు తెలుసునన్నారు. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు నీరు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నారని, కూలిపోయిన ప్రాజెక్టు నుంచి నీరు ఎలా తీసుకుపోతారని ప్రశ్నించారు. ఇప్పటికైనా గత ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు చెప్పి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసలైన రైతులకు భరోసా ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. తెలంగాణ కోసం కొట్లాడి రాష్ట్రం తెచ్చిన ఘనత కేసీఆర్, హరీశ్‌రావుకే దక్కిందన్నారు. ఇప్పటికైనా కేసీఆర్, హరీశ్‌రావును విమర్శించడం మానుకోవాలని లేనిపక్షంలో తగిన గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు.

నియామక పత్రాలు అందజేస్తున్న జిల్లా ఇన్‌చార్జి యాదయ్య తదితరులు

చేర్యాల, జనవరి 19: ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీని ఆదివారం నియమించినట్లు జిల్లా ఇన్‌చార్జి మల్లిగారి యాదయ్య తెలిపారు. పట్టణ అధ్యక్షుడిగా భూమిగారి మధుకర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామగల్ల కిశోర్, అధికార ప్రతినిధిగా మల్లిగారి ఆదిత్య, జనరల్ సెక్రటరీగా బస్వగల్ల వంశీ, జాయింట్ సెక్రటరీగా గందమాల మహేశ్, క్యాషియర్‌గా పోతుతంటి హేమంత్, భూమిగారి విష్ణు, పోతుగంటి సాయి, భూమిగారి మధు నియమితులయ్యారు. కార్యక్రమంలో భూమిగారి మనోహర్, సనువాల ప్రసాద్, భూమిగార కరుణాకర్, భూమిగారి దామోదర్, మల్లిగారి నర్సింహులు, సర్వగల్ల నర్సయ్య పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కిష్టంపేటలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం

కొమురవెల్లి, జనవరి 19: ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని కిష్టంపేటలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 600 మందికి వైద్య పరీక్షలు చేయడంతో పాటు ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ కొమురవెల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో న్యూరో డాక్టర్ మణిదీప్‌రావు, ఆర్థోపెడిక్ డాక్టర్ కృష్ణకుమార్, పీడియాట్రిషన్ డాక్టర్ రవితేజగౌడ్, సంతోష్‌కుమార్, కంటి వైద్యని పుణురాలు డాక్టర్ మమతారెడ్డి, స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ సాయిశ్రీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ వందేండ్ల ఉత్సవాలు

సిద్దిపేట పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

సిద్దిపేట, జనవరి 19: భారత కమ్యూనిస్టు పార్టీ వందేండ్ల ఉత్సవాలను ఆదివారం సిద్దిపేటలోనిర్వహించారు. పట్టణంలోని విక్టరీ చౌరస్తా వద్ద సీపీఐ మాజీ ఎమ్మెల్యే ఎడ్ల గురువారెడ్డి విగ్రహానికి ఆపార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మంద పవన్ పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రదర్శన ర్యాలీని ప్రారంభించారు. పట్టణంలోని శివానుభవ మండపం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం వందేండ్ల ఉత్సవాల సభ నిర్వహించారు. ఏఐటీయూసీ నాయకుడు లక్ష్మణ్ పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

సంగారెడ్డి పట్టణంలో ఈనెల 25 నుంచి 28 వరకు జరగనున్న సీపీఐ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తీగల సాగర్ కోరారు. సిద్దిపేటలో సీపీఐ రాష్ట్ర మహాసభల ప్రచార జాతను ఆయన ప్రారంభించి మాట్లాడారు. బహిరంగ సభకు సీపీఐ పొలిట్ బ్యూరో సభ్యురాలు కామ్రేడ్ బృందాకారత్, కామ్రేడ్ రాఘవులు హాజరవుతారన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి, నాయకుడు యాదవరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోపాలస్వామి, శశిధర్, సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వెంకటమావో, కృష్ణారెడ్డి, రవికుమార్, అరుణ్‌కుమార్, రవీందర్, నవీన, బాలనర్సయ్య, శిరీష, ప్రశాంత్, నాయకులు తిరుపతిరెడ్డి, కనకయ్య, రాజు, అరవింద్, కనకాచారి, రవీంద్రాచారి, రాజిరెడ్డి, ఎల్లయ్య, కళావతి, సంజు, అభిషేక్ భాను, రాజనర్సు, మల్లయ్య, రాజయ్య, నరసింహులు, తిరుపతి పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

సిద్దిపేట టౌన్.జనవరి 19 : వాహనదారులు నిబంధనలు పాటించాలని టూటౌన్ సీఐ ఉపేందర్ సూచించారు. ట్రాఫిక్ నిబంధనలపై నర్సాపూర్ ఎక్స్‌రోడ్డు వద్ద వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ తప్పిదాల కారణంగానే అధిక శాతం ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

యువత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సిద్దిపేట వన్‌టౌన్ సీఐ వాసుదేవారావు సూచించారు.పట్టణంలోని వ్యాపారస్తులు,యువతకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎస్సై కొమురయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం

గజ్వేల్, జనవరి 19: గజ్వేల్‌లోని సెయింట్ మేరీస్ పాఠశాలలో 1998-99లో టెన్త్ పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం గజ్వేల్‌లో నిర్వహించారు. పూర్వ ఉపాధ్యాయులు నర్సింహులు, ప్రసాద్, శ్రీనివాస్, సర్వేశ్వర్‌రావు, అచ్చిత్‌రెడ్డి, సుఖేందర్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు జంగం రమేశ్, గంగిశెట్టి రవీందర్, వెంకట్‌రెడ్డి, రజినీకాంత్, వెంకటేశ్, నగేశ్, కిరణ్‌కుమార్, ధనలక్ష్మి, మంగమ్మ, రమాదేవి పాల్గొన్నారు.

చేర్యాలలో..

చేర్యాల, జనవరి 19: మండలంలోని ఆకునూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2004-05 విద్యా సంపత్సరం టెన్త్ బ్యాచ్ విద్యార్థులు సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో నాడు పాఠాలు బోధించిన టీచర్లను సన్మానించారు.

దుబ్బాకలో..

దుబ్బాక,జనవరి 19: దుబ్బాక ప్రభుత్వ పాఠశాలలో (మాజీ సీఎం కేసీఆర్ విద్యనభ్యసించిన బడి) 1978-79లో టెన్త్ పూర్తి చేసిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకొన్నారు. ఆనాడు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించి గురుభక్తిని చాటుకున్నారు. పూర్వ విద్యార్థుల్లో తొగుట ఎంఈవో యాదవరెడ్డి, దుబ్బాక మున్సిపల్ ఉద్యోగి రామస్వామి ఉన్నారు.

గజ్వేల్‌లో ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

దుబ్బాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ...

చేర్యాలలో ఆకునూరు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేత

సిద్దిపేట టౌన్,జనవరి 19 : సిద్దిపేట సాయి విద్యానగర్‌లో షిర్డీ సాయిబాబా ఆలయ 28 వార్షికోత్సవానికి రావాలని కోరుతూ సాయిబాబా సేవా సంస్థాన్ ట్రస్ట్ సభ్యులు ఆదివారం మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆలయ అధ్యక్షుడు గందె శ్రీనివాస్,కార్యదర్శి నర్సయ్య, సంయుక్త కార్యదర్శి ప్రభాకర్ రావు, కోశాధికారి శివానందం,లక్కరసు రవి,ప్రశాంత్ పాల్గొన్నారు.

హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఆలయ సభ్యులు

గిరిజన తండాల అభివృద్ధే లక్ష్యం

- మంత్రి పొన్నం ప్రభాకర్

నీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు

అక్కన్నపేట, జనవరి 19: గిరిజన తండాల అభివృద్ధే లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని పలు గిరిజన తండాలు, అనుబంధ పల్లెలు, గ్రామాల్లో రూ. 7 కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేయడంతో పాటు పూర్తైనా పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తండాల అభివృద్ధి కోసం రూ. 43 కోట్లు మంజూరయ్యాయన్నారు. ప్రతి తండాకు తారు రోడ్డు, తాగునీటి సౌకర్యం కోసం పైపులైన్లు, ఇంటింటికీ నల్లాలు, తాగునీటి ట్యాంకులు, గ్రామ పంచాయతీ భవనాలు, ఇతరత్రా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. హుస్నాబాద్‌లోని సేవాలాల్ భవనానికి రూ. 45 లక్షలతో పాటు రోడ్డు నిర్మాణానికి రూ. 10 లక్షలు ప్రత్యేకంగా కేటాయించినట్లు తెలిపారు. రోడ్ల పనులను త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.భూ నిర్వాసితుల సమస్యను పరిష్కరిస్తామన్నారు. అర్హత కలిగిన తండాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ముత్యాల సంజీవరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి అయిలయ్య, ధరావత్ తిరుపతినాయక్, అయిలయ్య, ప్రభాకర్, స్వామిరెడ్డి, మల్లారెడ్డి, రాజిరెడ్డి, రాజయ్య, శ్రీనివాస్, కైలునాయక్ పాల్గొన్నారు.



మిరుదొడ్డిని కమ్మేసిన పొగమంచులో లైట్లు వేసుకొని వెళ్తున్న ఆర్టీసీ బస్సు

కమ్ముకున్న పొగమంచు

మిరుదొడ్డి, జనవరి 19: మిరుదొడ్డి టౌన్‌లో ఆదివారం పొగమంచు కమ్మేసింది. ఉదయం 9.30 గంటల వరకు పొంగ మంచు కారణంగా రహదారులు కనిపించక ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వాహనాలకు లైట్లు వేసుకొని ప్రయాణం కొనసాగించారు. ప్రజలు ఇండ్ల నుంచి బయటకు వెళ్లడానికి ఇక్కట్లు తప్పలేదు.

పీఎస్‌లో ఎమ్మార్పీఎస్ నాయకుల ఫిర్యాదు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 19: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివారం మద్దూరు పీఎస్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మద్దూరు, ధూళిమిట్ట మండలాల ఇన్‌చార్జి సుందరగిరి భాస్కర్‌మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న జరిగే 'లక్ష డప్పులు, వెయ్యిగొంతుకలు' సభను విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ ధూళిమిట్ట మండల అధ్యక్షుడు రాజేశ్‌మాదిగ, మండల అధికార ప్రతినిధి సంపత్‌మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌మాదిగ, మండల సహాయ కార్యదర్శి పోతరాజు కనకయ్యమాదిగ, గొల్లూరి రాజుమాదిగ పాల్గొన్నారు.

భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలి

ప్రజలకు, వాహనదారులకు సూచనలు చేస్తున్న భూంపల్లి ఎస్సై హరీశ్

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జనవరి 19: పల్లెల్లోని యువతీ యువకులు ఉన్నత చదువులు చదివి భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని భూంపల్లి ఎస్సై వి.హరీశ్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం అక్బర్‌పేటలో వాహనదారులు, ప్రజలకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

త్రిబుల్ రైడింగ్ చెయ్యొద్దు

గజ్వేల్, జనవరి 19: ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చెయ్యొద్దని, ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ మురళి, డిపో మేనేజర్ పవన్ సూచించారు. ఆదివారం గజ్వేల్ బస